# మరో ఫెయిర్ లేడీ

ఒక డోరియాల చీర రోడ్డుమీద వెళ్తూంటే "హల్లోవ్ సుబ్బులూ" అంటూ మావారు కిటికీ వూచల్ని పట్టుకు కేకెట్టారు.

హూ ఈజ్ దట్? అన్నా న్నేను.

నాట్ సీత, నాట్ రాధ, నాట్ కుసుమా ఆర్ కమలా బట్ -

దట్ మబ్బులూ ఈజ్ "మై ఫెయిర్ లేడీ" అన్నారు మావారు.

టట్ - వీల్లేదు. వూచలు వంచకండి అన్నా - ఈ (గురుడి) వాలకం అట్టే పెద్దమనిషి తరహాగాలేదని పచ్చడి చేస్తున్నా, పప్పురుబ్బుతున్నా; అంట్లుతోమిస్తున్నా, అటక సర్దుతున్నా - ఒక కన్ను (ఓన్లీ ఒన్ ఐ) అటుకేసివుంచి రెండో కంటితో నా పని నేను చూసుగుంటున్నాను. అదేదో దిక్కుమాలిన సిన్మా చూసినప్పట్నుంచీ, మావారి రెండుకళ్ళూ "మరో ఫెయిర్ లేడీ" కోసం వెతుకుతున్నట్లున్నాయి, ఫెయిర్‌లేడీ గురించి మగాళ్ళు థింక్ చేయకుండా మనం అన్నిస్క్రూలు బిగించలేము కదా; కొన్ని స్క్రూలు వదులయాయేమో, పోనీ మనమే సరిపెట్టుకుందామంటే "మగబుద్ధి ప్రణయాంతకం" అని మొగుడ్ని కంట్రోలుచేయలేని ఆడది, గృహ బల్లి, గృహదోమ, గృహచీమ, గృహ ఈగ అవుతుంది కాని గృహలక్ష్మి ఎలా అవుతుంది? దేర్‌ఫోర్ - ఈ మగాళ్ళు పైకి బుద్ధిమంతుల్లా, పత్నీ వ్రతుల్లా కనిపించినా, లోపల కొంచెం కంతిరీ లన్న విషయం మనం గుర్తుంచుకోవాలి. దోసకాయపప్పు ఎక్సలెంటు అంటూనే దొండకాయ కూర చేసినందుకు తిడతారు.

కమింగ్ టు ది పాయింటు - హూ ఈజ్ దట్ సుబ్బులూ - అని అడిగేరు పాఠక్సు.

సుబ్బులూ ఈజ్ నాట్ జాంపండూ, చెరుకుముక్క, తేనెసీసా-- షి ఈజ్ నాట్ విజయలలితా ఆర్ బన్‌రొట్టె - నైదర్ కాంచన నార్ భారతి - ఆఫ్టరాల్ సుబ్బులు అనగా ఒక పనిమనిషి కూతురు. రెచడ్ పూర్ క్రీచర్ -అది మా పిల్లను ఎత్తుకుమోసేది. నా వెలిసిపోయిన చినిగిన జాకెట్లు తొడుక్కునేది. నేనిచ్చిన పాతవే కట్టుకున్నా, అది అగ్గిమీద గుగ్గిలంలా వుండేది. కాని కాళిదాసు చెప్పిన అనాఘ్రాతపుష్పంలా వుండేది కాదని, మా వీధిలో సోడాలమ్మే కుర్రాళ్లు చెప్తారని మావారు అంటారు.కోస్తున్నారు సార్ అన్నా మన సోడాకుర్రాళ్ళకి సుబ్బులు బ్యూటీ గురించి తెలుస్తుంది. కాని కాళిదాసు గురించేం తెలుస్తుంది సార్ అంటే నాకేసి గుడ్లురిమి చూశారు. మావారికి పిగ్మేలియన్ రాసిన "షా" మేనత్తకొడుకులా ఆలోచించడం వచ్చేసింది. దట్ (డర్టీ) సుబ్బుల్ని ఒక మహారచయిత్రిగానో నటిగానో, గొప్ప సొసైటీ లేడీగానో తయారు చేసి అందర్నీ షాక్ చేయాలని వూహిస్తున్నట్లుండేవారు, దాని వేషం కట్టూబొట్టూ మార్చడం మీ తరమా (సోడాకుర్రోళ్లూరుకోరు) అని చెప్తే వినిపించుకుంటేనా? సరే యిలావుండగా, సుబ్బులూ యీజ్ మిస్సింగ్ ఫర్ ది పాస్టు టూడేస్ (అనగా సుబ్బులను పడుచుపిల్ల గత

రెండురోజులుగా కనబడుటలేదు) ఎందుకెందుకని చూస్తూ వూరుకుంటే – ఈ మధ్య మావారు, రోడ్డుమీద నడిచివెళ్లే రకరకాల స్త్రీలను పరకాయించి చూడ్డం, కట్టూబొట్టూ, నడక విలాసం, వయ్యారంగురించి కామెంటరీలు వినిపించడం, పనిమనిషి వస్తే కుర్చీలోంచి లేవడం, కూరలమ్మాయి కేక అల్లంత దూరంలో వినపడగానే వీథిలోకి ముందుగా వెళ్ళి నిలబడటం, పాలమ్మితోమాట కలపబోవడం చేస్తూవచ్చారు.

ఏమాట కామాటే చెప్పుకోవాలి. సుబ్బులూ యీజ్ అవర్‌గైడింగ్ స్టార్... ఇరుసున కందెన వేయక పరమేశ్వరు బండియైన పారదు సుమతీ; సుబ్బులు లేకపోతే దొడ్లో నాకూ తోచదు. అది ఎలక్ట్రిక్ వైర్...

సుబ్బులు కనపడకపోవడం ఒక పాయింటు ఆ వంకన కిటికి వూచల్ని పట్టుకు వ్రేలాడి డోరియాల చీరలు లెక్కపెట్టడం, రోడ్డుమీదపోయే ఆడాళ్ల ఆరాలుతీయడం, అప్పలమ్మలతో ఇంటర్వ్యూలు జరపడం, "నాన్సెన్స్" పనికిరాదంటాను.

మావారికి సుబ్బులంటే చాలా యిష్టం – మేకలా వుండేదాన్ని మేనకలా తయారుచేసింది వారే. చింపిరిజుట్టు, మట్టి వొళ్ళూ, చీవిడి ముక్కు, చీకిరికళ్లూ, మోకాళ్ళకిందికి గౌను "సుబ్బులు" మాయింటికొచ్చినపుడు, అది గ్రాస్ గరల్‌లా మరీ డర్టీ స్మెల్ కొడ్తూ గజ్జికుక్క పిల్లలాగుండేది. ఏడేళ్ళో ఎనిమిదేళ్ళో... మన మాట దానికి బోధపడేదికాదు. దాని మాట మనకు తెలిసేదికాదు. కిలుంపట్టిన యిత్తడి గ్లాసులా వుండే సుబ్బుల్ని, తళతళా మెరిసిపోయే స్టీలు మరచెంబులాచేసిన ఘనత మాదే – అబద్ధాలు చెప్పడం, చేవాటుతనం లేకుండా జాగ్రత్తపడి దానికి కాస్త మంచీ, మర్యాదా మప్పేము. ఎలకలా మాడనివ్వకుండా తిండిపెట్టి పోషించి కాస్త పనీ పాటా చెప్పి, శుచీశుభ్రతా అలవాటు చేసేము. మావారు మరో మెట్టు పైకెళ్ళి... దానికి చిలక పలుకుల్లాంటి ఇంగ్లీషు ముక్కలు నేర్పారు. "గుడ్ మార్నింగ్" "థాంక్స్" "హౌడుయుడూ" "ఓకే" "మై నేమ్ ఈజ్ సుబ్బులూ" "మే ఐ హెల్పయు" "ప్లీజ్" "ఆల్‌రైట్" "సారీ" యిలాంటి మాటల్ను కరెక్టుగా వాడడం దానికి నేర్పేరు. అక్షరజ్ఞానం, వంశ క్రమానుగత సంస్కారం లేని పిల్లకు వినికిడివల్ల ఏమైనా అబ్బుతుందా... అబ్బితే మనుష్యుల్ని త్వరత్వరగా మార్చొచ్చు. అలా మార్చకలిగితే, అప్పుడీ కులాలు గొప్పలూ, దర్జాలు డాబులమీద దెబ్బతీయొచ్చు. కొబ్బరిపుల్లలతో దానిని చురుక్కుమనేలా కొట్టి, అది ఏడిస్తే చాక్లెట్లు పెట్టి, యాసగా కేకలుపెడుతూ వికారంగా మాట్లాడ్డం దానిచేత మానిపించారు. అయ్యగారో – అమ్మగారో – లెగండి – తొంగున్నారు – కూకోండి – అయ్యబాబో – అమ్మనాయనో – సాలు.. సాపనవట – తెల్దు – నాకే టెరిక, యిలా మాట్లాడితే తన్నినంత పనిచేసి తిండి పెట్టవని బెదిరించారు.

కతిపయ దినంబులు గడిచినంత – దానికి తలంటు బోయించి మంచి రూపశిల్పి (మేకప్ మాన్) ని తెచ్చి, స్వప్నసుందరి లాగ అలంకరింపచేసి, అప్‌టుడేట్ గరల్‌లాగా ముస్తాబుచేయించి, తన వెంటన్ సిరిలచ్చి వెంట అన్నట్టు థియేటరుకి తీసుకెళ్ళారు. ఆయన ముందుంటే అది

వారి వెనక్కాల,వారిద్దరి వెనక్కాల నేనూ – వెళ్లేము. థియేటర్లో అంతా సుబ్బులు కేసి ఎగాదిగా చూడ్డం మొదలెట్టారు. ఎవరో అడిగితే దానిపేరు సుజాత అనీ ప్రఖ్యాత నవలా రచయిత్రి అనీ, అది ఎక్స్ జమీందార్ ఆఫ్ బంకంపేట, మరియు సంచనలచిత్రనిర్మాత రావు భూపతిరావు బహద్దర్ మేనకోడలనీ చెప్పారు. థియేటర్లో డ్రింకులు కొట్టే కుర్రాళ్ళు సుబ్బులుదాకావచ్చి స్టాపయి పోయేవారు.

తరువాత రెస్టోరెంటు కెళ్ళి ఏ.సి. లో లంచ్ కానిచ్చేము. అక్కడో సర్వరు సుజాతకేసి ఎగాదిగాచూస్తూ నిలబడిపోతే మావారు కోప్పడ్డారు. బేక్టు పెవిలియన్... ఇంటికొచ్చాక సుబ్బులు బావురుమని ఏడ్చింది చాప మీద చతికిలబడి – నాకు దాని అవస్థచూస్తే, చెప్పొద్దూ జాలేసింది. వ్హాట్వ్హాట్ వ్హాట్ అంటూ వచ్చారు మావారు. అది ఒంటిమీదున్న ఎరువుసొమ్ము లన్నీ తీసి చాపమీద కుప్పగా పోసి, నేనిచ్చిన పాత డోరియాలచీర కట్టుగుంది. షియీజ్ స్వీట్ సిక్టీన్, ఇది జరిగాక వారం రోజులకు ఒన్ఫైన్ మార్నింగ్ సుబ్బులు అనేటువంటి పదహారేళ్ళ పడుచుపిల్ల, షియీజ్ మిస్సింగ్, అనగా కనబడుటలేదు. నేను వాకబు చేశాను అది దట్ స్వీట్ సుబ్బులూ మా వీథిలో సోడాలమ్మేకుర్రాడితో సినిమాహాల్లో, రిక్షాలో, కాకా హోటల్లో కనిపించిందని ఎవరో చెప్పారు. నేను మా వారికీ భోగట్టా చెప్పలేదు. అసలే ఆయన ప్స్కాలూజ్గావుంది. సుబ్బులు కోసం, డోరియాలకోసం, మరో ఫెయిర్ లేడీకోసం, మావారు కిటికీ వూచల్ని పట్టుకు చూస్తూ వులికులికి పడుతుంటారు. మనుషుల్ని మనం మార్చలేం కనుక గురూగారూ, చుట్టూవున్న పరిస్థితుల్ని మార్చడానికి ట్రయిచేయడం గుడ్ – బెటర్ – బెస్టు;

# ది రెడ్ రోజ్

మధ్యాహ్నం చేసినదోసకాయపప్పు కాని, మామిడికాయ పప్పుకాని అట్టే పెట్టిరాత్రికి వడ్డిస్తే – మా ఎడిటర్ అట్ హోమ్ – “వ్హాట్ సీటా! ఈవెనింగ్ మిడ్నైట్ డాక్ ఎడిషన్స్కి సేంమేటరేనా! పేజీమార్చు” అంటారు చిరాగ్గా. అఫిషియల్ లాంగ్వేజీ ఇంట్లో మాట్లాడే వాళ్ళను చూస్తే “పిటీ” చేయాలనిపిస్తుంది. నాక్కోపమొచ్చి “ఈవాళ హెడ్లైన్సేవిటి చెప్పండి” అని ప్రశ్నిస్తాను. “బెండకాయ వేయించి కొబ్బరి కాయ పచ్చడి చెయ్యి. నిన్నటి మేటరుంటె కిల్చెయ్యి. దాన్ని వాడైకు ఇంకా కొన్ని కాలమ్స్ బ్లాంకుంటే కందిపొడుం, గోంగూర, కే.కె., (కొరివికారం)తో సరిపెట్టు” అంటారు హవుస్ మొగుడు హవుస్వైఫ్ నాతో.

“పప్పుచారు స్టాండింగులో వుందండీ,”

“డామ్ దట్ బ్లడీ పప్పుచారు, పనిమనిషి కిచ్చే సప్లిమెంట్లో తోసెయ్యలేకపోయావా?”